# టీఎస్‌పీఎస్సీ గ్రూప్ – II

## పేపర్ – I

## జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్

## మోడల్ పేపర్

**సమయం: 2.30 గంటలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** రియో ఒలింపిక్స్‌లో భారత్ తరపున 121 మంది క్రీడాకారులు ఎన్ని క్రీడాంశాల్లో పాల్గొన్నారు?

ఎ) 13 బి) 14 సి) 15 డి) 16

**2.** 31వ వేసవి ఒలింపిక్ క్రీడల్లో భారత్ ఎన్ని పతకాలను సాధించింది?

ఎ) 2 బి) 3 సి) 4 డి) 5

**3.** 101వ రాజ్యాంగ సవరణ చట్టం – 2016 ప్రకారం భారత రాజ్యాంగంలో కింది ఏ ఆర్టికల్‌ను కొత్తగా చేర్చారు?

ఎ) ఆర్టికల్ 246 A బి) ఆర్టికల్ 269 A సి) ఆర్టికల్ 279 A డి) అన్నీ

**4.** GST ని విస్తరించండి.

ఎ) జనరల్ సర్వీస్ టాక్స్ బి) గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్

సి) గూడ్స్ అండ్ స్టేషనరీ టాక్స్ డి) గ్లోబల్ సర్వీస్ టాక్స్

**5.** G – 20 దేశాల 11వ సదస్సు ఏ నగరంలో జరిగింది?

ఎ) హాంగ్జౌ బి) గ్యాంగ్జౌ సి) టోక్యో డి) లావోస్

**6.** 2016 జులై 13న బ్రిటన్ నూతన ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన థెరిసామే బ్రిటన్‌కు ఎన్నో మహిళా ప్రధాని?

ఎ) మొదటి బి) రెండో సి) మూడో డి) నాలుగో

**7.** 2016 జూన్ 23, 24 తేదీల్లో జరిగిన అణు సరఫరాదారుల బృంద (NSG) వార్షిక సదస్సుకు ఏ దేశం వేదికైంది?

ఎ) చైనా బి) అమెరికా సి) కెనడా డి) దక్షిణ కొరియా

**8.** బ్రెగ్జిట్ (BREXIT) కి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) SAARC నుంచి పాకిస్థాన్ వైదొలగడం బి) G – 7 నుంచి ఫ్రాన్స్ వైదొలగడం

సి) EU నుంచి బ్రిటన్ వైదొలగడం డి) EU నుంచి ఫ్రాన్స్ వైదొలగడం

**9.** భారత ప్రభుత్వం పప్పుధాన్యాల దిగుమతికి సంబంధించి ఏ దేశంతో ఒప్పందం చేసుకుంది?

ఎ) టాంజానియా బి) మొజాంబిక్ సి) మారిషస్ డి) దక్షిణాఫ్రికా

**10.** మిస్సైల్ టెక్నాలజీ కంట్రోల్ రెజిమ్ (MTCR)లో 35వ సభ్య దేశంగా ఇటీవల ఏ దేశం చేరింది?

ఎ) బల్గేరియా బి) రిపబ్లిక్ ఆఫ్ కొరియా సి) భారత్ డి) ఉక్రెయిన్

**11.** దేశంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2015 – 16లో ఎన్ని కోట్ల కుటుంబాలకు ఉపాధి హామీ కల్పించారు?

ఎ) 4.82 కోట్లు బి) 5.82 కోట్లు సి) 6.82 కోట్లు డి) 7.82 కోట్లు



R-2,3-11-16

12. వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ – 2016 పురుషుల సింగిల్స్ టైటిల్ విజేత ఎవరు?

ఎ) ఆండీ ముర్రే
బి) మిలోస్ రోనిచ్
సి) రోజర్ ఫెదరర్
డి) నొవాక్ జకోవిచ్

13. 2016 జూన్‌లో కేంద్ర ప్రభుత్వం ఏయే రంగాల్లో 100 శాతం FDI లకు అనుమతి కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది? (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) ను మరింత ఎక్కువగా ఆకర్షించడానికి ఏకీకృత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానంలో భాగంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.)

1) రక్షణ రంగం
2) పౌరవిమానయాన రంగం
3) ఔషధ రంగం
4) బ్యాంకింగ్ రంగం

ఎ) 1, 2 మాత్రమే
బి) 1, 3 మాత్రమే
సి) 1, 2, 3 మాత్రమే
డి) 1, 2, 3, 4

14. 2015లో అయిదేళ్లలోపు బాలల మరణాల్లో భారత్ ఎన్నో స్థానంలో ఉంది? (ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ UNICEF ఈ అంశంపై ద స్టేట్ ఆఫ్ ద వరల్డ్ చిల్డ్రన్ – 2016 పేరుతో నివేదిక విడుదల చేసింది.)

ఎ) 48
బి) 69
సి) 78
డి) 96

15. కేంద్ర 7వ వేతన సంఘానికి ఎవరు అధ్యక్షత వహించారు?

ఎ) జస్టిస్ శ్రీకృష్ణ
బి) జస్టిస్ ఎ.కె. మాథుర్
సి) జస్టిస్ శివరామకృష్ణన్
డి) జస్టిస్ రంగనాథ్ మిశ్రా

16. తమిళనాడులోని ఏ ప్రాంతంలో దేశంలో 13వ ప్రధాన ఓడరేవు (మేజర్ పోర్టు) ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదం తెలిపింది?

ఎ) రవ్వ
బి) కొట్టచ్చుమ్
సి) చీనాంబర్
డి) ఎనయాం

17. ప్రపంచ శరణార్థుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున నిర్వహిస్తారు?

ఎ) జనవరి 20
బి) ఫిబ్రవరి 20
సి) జూన్ 20
డి) సెప్టెంబరు 20

18. 2016, జూన్ 22న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO) అత్యధికంగా 20 ఉపగ్రహాలను ఏ రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రవేశపెట్టింది?

ఎ) PSLV – C31
బి) PSLV – C29
సి) PSLV – C32
డి) PSLV – C34

19. దేశంలో ఉన్నతవిద్యకు సంబంధించి ఏ రాష్ట్రపతి పోషించిన పాత్ర ప్రధానాంశంగా 'ద ఎడ్యుకేషన్ ప్రెసిడెంట్' పుస్తకాన్ని రూపొందించారు? (ఒ.పి. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ, ద ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ రిసెర్చ్ కెపాసిటీ బిల్డింగ్ (IIHED) సంయుక్తంగా దీన్ని ప్రచురించాయి.)

ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్
బి) అబ్దుల్ కలాం
సి) వి.వి. గిరి
డి) ప్రణబ్ ముఖర్జీ

20. ఎక్సర్‌సైజ్ మలబార్ – 2016 పేరుతో నౌకాదళ విన్యాసాలు నిర్వహించిన దేశాలేవి? (2016, జూన్ 10 నుంచి జూన్ 17 వరకు రెండు దశల్లో తూర్పు చైనా సముద్రంలోని వివాదాస్పద జలాలకు చేరువలో ఈ విన్యాసాలు జరిగాయి.)

ఎ) భారత్ – అమెరికా
బి) అమెరికా – జపాన్
సి) భారత్ – అమెరికా – జపాన్
డి) భారత్ – అమెరికా – జపాన్ – చైనా

**21.** కిందివాటిలో కేంద్ర కేబినెట్ ఆమోదించిన నూతన పౌర విమానయాన విధానానికి సంబంధించిన విధాన లక్ష్యాలు ఏవి?

1) ప్రపంచంలో ప్రస్తుతం 9వ స్థానంలో ఉన్న భారత పౌర విమానయాన మార్కెట్‌ను 2022 నాటికి 3వ స్థానానికి తీసుకురావడం.

2) 2015 నాటికి 8 కోట్లుగా ఉన్న దేశీయ టికెటింగ్‌ను 2022 నాటికి 30 కోట్లకు పెంచడం.

3) 2016 నాటికి 77 షెడ్యూల్డ్ వాణిజ్య విమానాలు ఉన్నాయి. 2019 నాటికి వీటి సంఖ్యను 127కి పెంచడం.

4) కార్గో పరిమాణాన్ని 4 రెట్లు పెంచి, 2027 నాటికి 10 మిలియన్ టన్నులకు పెంచడం.

ఎ) 1, 3 మాత్రమే బి) 2, 4 మాత్రమే సి) 2, 3, 4 మాత్రమే డి) 1, 2, 3, 4

**22.** నల్లధనాన్ని బహిర్గతం చేయడానికి భారత ప్రభుత్వం 2016 జూన్‌లో ఆదాయ వెల్లడి పథకాన్ని (Income Declaration Scheme) ప్రారంభించింది. ఇందులో భాగంగా 2016 సెప్టెంబరు 30 నాటికి దేశవ్యాప్తంగా ఎంత నల్లధనం బహిర్గతమైనట్లు భారత ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది?

ఎ) రూ.45,250 కోట్లు బి) రూ.55,250 కోట్లు

సి) రూ.65,250 కోట్లు డి) రూ.75,250 కోట్లు

**23.** 2016 సంవత్సరానికి వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందింది ఎవరు?

ఎ) యోషినోరి ఓసుమి బి) డేవిడ్ థౌలెస్ సి) డంకన్ హాల్డేన్ డి) మైఖేల్ కోస్టెర్లిట్జ్

**24.** సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది?

ఎ) మహారాష్ట్ర బి) ఛత్తీస్‌గఢ్ సి) కర్ణాటక డి) కేరళ

**25.** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్‌సిటీల పథకానికి తెలంగాణ నుంచి ఏ నగరాన్ని ఎంపిక చేశారు?

ఎ) మహబూబ్‌నగర్ బి) మెదక్ సి) వరంగల్ డి) కరీంనగర్

**26.** 2016, జూన్ 18న టాటా బోయింగ్ ఏరోస్పేస్ యూనిట్ ఏర్పాటు కోసం కేంద్ర రక్షణమంత్రి మనోహర్ పారికర్ ఏ ప్రాంతంలో శంకుస్థాపన చేశారు?

ఎ) నాచారం బి) ఆదిభట్ల సి) గచ్చిబౌలి డి) మణికొండ

**27.** 'ఊరు మనదిరా ..... ' పాటను ఎవరు రచించారు?

ఎ) గోరెటి వెంకన్న బి) రసమయి బాలకిషన్

సి) గూడ అంజయ్య డి) కాళోజీ నారాయణరావు

**28.** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఏ చేపను రాష్ట్ర చేపగా గుర్తించింది?

ఎ) ముర్రేల్ చేప (Channa striatus – చన్నా స్ట్రైటస్) బి) పొలస (Polasa – Hilsa tisha)

సి) వంజరం (Vanjaram) డి) బడేమట్ట (Badematta)

**29.** 2016 సంవత్సరానికి CNBC – TV18 'మోస్ట్ ప్రామిసింగ్ స్టేట్' అవార్డు గెలుచుకున్న రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తెలంగాణ సి) మహారాష్ట్ర డి) గుజరాత్

**30.** తెలంగాణ ప్రభుత్వం 'ఛనాఖా – కొరాటా బ్యారేజీని' ఏ నదిపై నిర్మించనుంది?

ఎ) ప్రాణహిత బి) మంజీర సి) గోదావరి డి) పెన్‌గంగా

**31.** 2016 సెప్టెంబరులో తెలంగాణలోని ఏ ప్రాంతంలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర పౌరవిమానయాన స్క్రీనింగ్ కమిటీ సూత్రప్రాయ అంగీకారం తెలియజేసింది?

ఎ) పాల్వంచ బి) రామగుండం సి) కొత్తగూడెం డి) చిలుకూరు

**32.** కాళోజీ నారాయణరావు పురస్కారం – 2016 ను కిందివారిలో ఎవరికి ప్రదానం చేశారు?

ఎ) గద్దర్ బి) గోరెటి వెంకన్న సి) సుద్దాల అశోక్‌తేజ డి) రసమయి బాలకిషన్

**33.** హిమోగ్లోబిన్ అనేది ఒక ...........

ఎ) ఎంజైమ్ బి) ప్రొటీన్ సి) చక్కెర డి) లిపిడ్

**34.** ఆహారంలో మాంసకృత్తుల లోపం వల్ల ఏ వ్యాధి కలుగుతుంది?

ఎ) క్వాషియార్కర్ బి) బెరిబెరి సి) కార్సినోమా డి) పెల్లగ్రా

**35.** రక్తంలో హిమోగ్లోబిన్ ఉపయోగం ఏమిటి?

ఎ) ఆక్సిజన్ రవాణా బి) రక్తం గడ్డ కట్టకుండా కాపాడటం

సి) కార్బన్ డై ఆక్సైడ్ రవాణా డి) ఎర్ర రక్తకణాల ఉత్పత్తి

**36.** మానవ అస్థిపంజర వ్యవస్థకు సంబంధించిన కింది అంశాలను సరిగా జతపరచండి.

1) జారుడు కీలు A) తుంటి

2) బొంగరపు కీలు B) మోచేయి

3) మడతబందు కీలు C) మెడ

4) బంతిగిన్నె కీలు D) మణికట్టు

ఎ) 1 - D, 2 - C, 3 - B, 4 - A బి) 1 - A, 2 - B, 3 - C, 4 - D

సి) 1 - B, 2 - C, 3 - D, 4 - A డి) 1 - C, 2 - A, 3 - D, 4 - B

**37.** పుష్పంలోని ఏ భాగాన్ని స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థ అంటారు?

ఎ) పరాగకోశం బి) పుష్పాసనం సి) అండకోశం డి) కేసరావళి

**38.** కాంతికి ఉన్న ఏ ధర్మం వల్ల ఆకాశం నీలిరంగులో కనిపిస్తుంది?

ఎ) ధ్రువణం బి) విశ్లేషణం సి) వక్రీభవనం డి) కాంతి పరిక్షేపణం

**39.** బురదలోని బుడగల్లో ఉండే వాయువు ఏది?

ఎ) బ్యూటేన్ బి) ప్రొపేన్ సి) మీథేన్ డి) బ్యూటేన్, ప్రొపేన్

**40.** అయానిక పదార్థాలు దేనిలో కరుగుతాయి?

ఎ) నీరు బి) పెట్రోల్ సి) కిరోసిన్ డి) బెంజీన్

**41.** ఒక ఆంగ్‌స్ట్రామ్ ఎన్ని మీటర్లకు సమానం?

ఎ) $10^{-10}$ బి) $10^{-11}$ సి) $10^{-12}$ డి) $10^{-13}$

**42.** దర్పణం ముందు నిలుచుని ఉన్న వ్యక్తి ఆ దర్పణం వైపు ఒక మీటరు నడిస్తే అతడికి, అతడి ప్రతిబింబానికి మధ్య దూరం .....

ఎ) ఒక మీటరు తగ్గుతుంది బి) ఒక మీటరు పెరుగుతుంది

సి) రెండు మీటర్లు తగ్గుతుంది డి) రెండు మీటర్లు పెరుగుతుంది

**43.** కాంపాక్ట్ డిస్క్ (CD) లో సమాచారాన్ని రాయడానికి, చదవడానికి ఏ కిరణాలను వాడతారు?

ఎ) లేజర్ కిరణాలు బి) X – కిరణాలు సి) $\gamma$ – కిరణాలు డి) $\alpha$ – కిరణాలు

**44.** తొలి ముఖ గుర్తింపు ATMను ఏ దేశం తయారు చేసింది?

ఎ) చైనా బి) జపాన్ సి) ఫ్రాన్స్ డి) భారత్



www.eenadupratibha.net

**45.** 104వ భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్ 2017లో ఎక్కడ జరగనుంది?

ఎ) ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం
బి) ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్
సి) ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ, చెన్నై
డి) శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి

**46.** స్వదేశీ పరిజ్ఞానంతో DRDO అభివృద్ధి చేసిన ప్రధాన యుద్ధట్యాంకు ఏది?

ఎ) అర్జున్ బి) భీమ సి) అజేయ డి) భీష్మ

**47.** యూట్రిఫికేషన్ అంటే....

ఎ) అదుపు లేకుండా విపరీతంగా డయాటమ్స్, శిలీంద్రాలు పెరగడం
బి) అదుపు లేకుండా శిలీంద్రాలు పెరగడం
సి) అదుపు లేకుండా డయాటమ్స్ పెరగడం
డి) అదుపు లేకుండా సూక్ష్మజీవులు పెరగడం

**48.** ఆహార గొలుసులో ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారుల వరకు ప్రతి స్థాయిలో ఉండే జీవుల సంఖ్య .....

ఎ) తగ్గుతుంది
బి) పెరుగుతుంది
సి) స్థిరంగా ఉంటుంది
డి) విపరీతంగా పెరుగుతుంది

**49.** కిందివాటిలో చిత్తడి నేలల సంరక్షణకు సంబంధించిన ఒడంబడిక ఏది?

ఎ) క్యోటో ప్రోటోకాల్
బి) మాంట్రియల్ ప్రోటోకాల్
సి) రామ్సర్ కన్వెన్షన్
డి) కార్టజీనా ప్రోటోకాల్

**50.** గ్లోబల్‌వార్మింగ్ నివారణకు గ్రీన్ ట్యాక్స్‌ను విధించిన మొదటి దేశం ఏది?

ఎ) జర్మనీ బి) ఫ్రాన్స్ సి) అమెరికా డి) న్యూజిలాండ్

**51.** కింది వాక్యాల్లో సరైంది ఏది?

1) ప్రపంచ ధరిత్రీ దినోత్సవం – ఏప్రిల్ 22
2) అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం – మే 22
3) ప్రపంచ జల దినోత్సవం – మార్చి 22
4) ప్రపంచ పర్యావరణ దినోత్సవం – జూన్ 5

ఎ) 1, 2 మాత్రమే బి) 1, 2, 3 మాత్రమే సి) 1, 2, 4 మాత్రమే డి) 1, 2, 3, 4

**52.** అగ్నిపర్వత పేలుళ్ల ఏ వైపరీత్యానికి ఉదాహరణ?

ఎ) భూ ఉపరితల వైపరీత్యం
బి) భూ అంతర్భాగ వైపరీత్యం
సి) వాతావరణ ఆధారిత వైపరీత్యం
డి) ఏదీకాదు

**53.** కింది ప్రవచనాల్లో సరైనవి ఏవి?

1) భూకంపాల అధ్యయనాన్ని 'సిస్మాలజీ' అంటారు.
2) భూకంపాలు తెల్లవారుజామున మాత్రమే సంభవిస్తాయి.
3) సాధారణంగా భూకంపాలు సంభవించినప్పుడు P – తరంగాలు మాత్రమే వెలువడతాయి.
4) మితిమీరిన గనుల తవ్వకం భూకంపాలకు దారితీస్తుంది.

ఎ) 1, 2, మాత్రమే బి) 1, 4 మాత్రమే సి) 1, 3 మాత్రమే డి) 1, 2, 3, 4



www.eenadupratibha.net

**54.** 'సైక్లోన్' అనేది ఏ భాషా పదం?

ఎ) లాటిన్ బి) గ్రీకు సి) ఫ్రెంచ్ డి) పర్షియన్

**55.** భారతదేశంలో విపత్తు నిర్వహణ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

ఎ) 2004 బి) 2005 సి) 2006 డి) 2007

**56.** గుజరాత్‌లోని భుజ్ ప్రాంతంలో అతి పెద్ద భూకంపం ఎప్పుడు సంభవించింది?

ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

**57.** తేమ వర్షంగా కురవడాన్ని ఏ పేరుతో పిలుస్తారు?

ఎ) ఆర్ద్రత బి) తుషారం సి) హిమం డి) అవపాతం

**58.** 'కాఫీ పోర్ట్ ఆఫ్ వరల్డ్' అని దేన్ని అంటారు?

ఎ) కేప్ టౌన్ బి) రియో డిజనీరో సి) కోచి డి) కొలంబో

**59.** భూమధ్యరేఖ ప్రాంత అరణ్యాలను కిందివిధంగా పిలుస్తారు?

ఎ) పంపాలు బి) టైగాలు సి) సెల్వాలు డి) చిట్టడవులు

**60.** 'మిస్ట్రల్' అంటే .....

ఎ) తీవ్ర ఉష్ణగాలులు బి) సమోష్ణ వాయువులు

సి) సమశీతల వాయువులు డి) అతిశీతల వాయువులు

**61.** కింది వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ప్రపంచ భూభాగంలో భారత భూభాగం 2.4 శాతం.

2) దేశంలోని 17 రాష్ట్రాలు అంతర్జాతీయ భూ సరిహద్దును కలిగి ఉన్నాయి.

3) భారతదేశ మొత్తం తీరరేఖ పొడవు 7,516 కిలోమీటర్లు.

4) 23 1/2° ఉత్తర అక్షాంశమైన కర్కట రేఖ దేశంలోని 8 రాష్ట్రాల మీదుగా వెళ్తుంది.

ఎ) 1, 4 మాత్రమే బి) 1, 3 మాత్రమే సి) 1, 2, 3 మాత్రమే డి) 1, 2, 3, 4

**62.** దేశంలో విస్తరించి ఉన్న అతి పురాతన పర్వతాలేవి?

ఎ) వింధ్య, సాత్పురా పర్వతాలు బి) ఆరావళి పర్వతాలు

సి) హిమాలయ పర్వతాలు డి) తూర్పు కనుమలు

**63.** పాత ఒండ్రు నేలలను ఏమని పిలుస్తారు?

ఎ) బాబర్ బి) టెరాయి సి) ఖాదర్ డి) భంగర్

**64.** 'కాల బైశాఖీ' అనే స్థానిక పవనాలు ఏ రాష్ట్రంలో వీస్తుంటాయి?

ఎ) పశ్చిమ్ బంగ బి) కేరళ సి) కర్ణాటక డి) గుజరాత్

**65.** భారతదేశంలో అధిక విస్తీర్ణంలో ఏ రకమైన అడవులు వ్యాపించి ఉన్నాయి?

ఎ) ఉష్ణమండల ఆర్ద్రతతో కూడిన సతతహరిత అరణ్యాలు

బి) ఉష్ణమండల ఆర్ద్రతతో కూడిన ఆకురాల్చే అరణ్యాలు

సి) ఉప ఉష్ణమండల అనార్ద్ర సతతహరిత అరణ్యాలు

డి) తేమతో కూడిన సమశీతోష్ణ మండల పర్వత ప్రాంత అరణ్యాలు

**66.** 2014 – 15లో అత్యధికంగా ఉత్పత్తి చేసిన పంటలు, రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?

ఎ) వరి – పశ్చిమ్ బంగ
బి) గోధుమ – ఉత్తర్ ప్రదేశ్
సి) వేరుశెనగ – రాజస్థాన్
డి) పత్తి – గుజరాత్

**67.** తెలంగాణ రాష్ట్ర మొత్తం విస్తీర్ణం ఎంత?

ఎ) 1,14,840 చ.కి.మీ.
బి) 1,12,077 చ.కి.మీ.
సి) 1,11,088 చ.కి.మీ.
డి) 1,10,077 చ.కి.మీ.

**68.** తెలంగాణలో నూతన జిల్లాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి సరైన వాక్యం ఏది?

1) ప్రస్తుతం రాష్ట్రంలోని మొత్తం జిల్లాల సంఖ్య 31.
2) కొత్తగా 21 జిల్లాలను ఏర్పాటు చేశారు.
3) కొత్తగా ఏర్పడిన రెవెన్యూ మండలాలు 125.
4) కొత్తగా ఏర్పడిన రెవెన్యూ డివిజన్లు 25.

ఎ) 1, 2 మాత్రమే
బి) 1, 2, 3 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే
డి) 1, 2, 3, 4

**69.** జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాష్ట్రంలోని మొత్తం రెవెన్యూ డివిజన్లు 68 కాగా, రెవెన్యూ మండలాలు ఎన్ని?

ఎ) 459 బి) 535 సి) 549 డి) 584

**70.** 'రాజన్న జిల్లా'ను ఏ మాతృజిల్లా నుంచి ఏర్పాటు చేశారు?

ఎ) మెదక్ బి) కరీంనగర్ సి) ఖమ్మం డి) వరంగల్

**71.** కిందివాటిలో ఏ ప్రాంతాన్ని జోగులాంబ జిల్లాగా ఏర్పాటు చేశారు?

ఎ) గద్వాల
బి) కొత్తగూడెం
సి) భూపాలపల్లి
డి) సిరిసిల్ల

**72.** సింధు నాగరికత కాలంలో కోటలకు ప్రసిద్ధి చెందిన నగరమని దేనికి పేరు?

ఎ) చన్హుదారో
బి) లోథాల్
సి) మొహెంజొదారో
డి) హరప్పా

**73.** మౌర్యుల కాలంలో 'సన్నిధాత' ఎవరు?

ఎ) అకౌంటెంట్
బి) కోశాధికారి
సి) సేనాధిపతి
డి) ప్రధానమంత్రి

**74.** కింది వాక్యాల్లో సరైనవి ఏవి?

1) రాజు నెమలికి మేత వేస్తున్నట్లుండే బంగారు నాణేలను కుమారగుప్తుడు ముద్రించాడు.
2) చైనా యాత్రికుడు 'ఫాహియాన్' రెండో చంద్రగుప్తుడి కాలంలో భారత్‌ను సందర్శించాడు.
3) రెండో చంద్రగుప్తుడు తనకాలంలోని బంగారు నాణేలపై సింహం గుర్తు వేయించాడు.
4) వి.ఎ. స్మిత్ అనే చరిత్రకారుడు సముద్రగుప్తుడిని ఇండియన్ నెపోలియన్‌గా అభివర్ణించాడు.

ఎ) 1 మాత్రమే
బి) 1, 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే
డి) 1, 2, 3, 4

**75.** కిందివాటిని జతపరచండి.

1) లాఖ్ బక్ష్ — a) అల్లాఉద్దీన్ ఖిల్జీ

2) బ్లడ్, ఐరన్ పాలసీ — b) ఇల్‌టుట్‌మిష్

3) ఇక్తా పద్ధతి — c) కుతుబుద్దీన్ ఐబక్

4) దాగ్ – చిరాహ్ — d) బాల్బన్

ఎ) 1 - c, 2 - d, 3 - b, 4 - a    బి) 1 - b, 2 - c, 3 - a, 4 - d

సి) 1 - a, 2 - b, 3 - c, 4 - d    డి) 1 - d, 2 - a, 3 - b, 4 - c

**76.** కింది యుద్ధాలకు సంబంధించిన సరైన కూర్పు ఏది?

1) మొదటి పానిపట్టు యుద్ధం — a) 1764 AD

2) రెండో పానిపట్టు యుద్ధం — b) 1526 AD

3) ప్లాసీ యుద్ధం — c) 1556 AD

4) బాక్సర్ యుద్ధం — d) 1757 AD

ఎ) 1 - b, 2 - c, 3 - d, 4 - a    బి) 1 - c, 2 - b, 3 - a, 4 - d

సి) 1 - a, 2 - b, 3 - d, 4 - c    డి) 1 - b, 2 - a, 3 - b, 4 - c

**77.** కిందివాటిలో సరైన వాక్యం ఏది?

1) లార్డ్ రిప్పన్ స్థానిక స్వపరిపాలన పితామహుడిగా పేరుపొందాడు.

2) లార్డ్ లిట్టన్ గవర్నర్ జనరల్‌గా ఉన్న కాలంలో 'వర్నాక్యులర్ ప్రెస్‌యాక్ట్'ను జారీ చేశారు.

3) 1798లో లార్డ్ వెల్లస్లీ సైన్యసహకార పద్ధతిని ప్రవేశపెట్టాడు.

4) 1885లో లార్డ్ డఫ్రిన్ కాలంలో భారత జాతీయ కాంగ్రెస్ (INC) తొలి సమావేశం బొంబాయిలో జరిగింది.

ఎ) 1, 2 మాత్రమే    బి) 1, 2, 3 మాత్రమే

సి) 1, 2, 4 మాత్రమే    డి) 1, 2, 3, 4

**78.** 1942, ఆగస్టు 8న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (AICC) ఏ సమావేశంలో 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని ఆమోదించింది?

ఎ) మద్రాసు    బి) కలకత్తా    సి) లాహోర్    డి) బొంబాయి

**79.** 'సంపద తరలింపు సిద్ధాంతం (డ్రెయిన్ ఆఫ్ వెల్త్ థియరీ)'ని ఎవరు తెలియజేశారు?

ఎ) మోక్షగుండం విశ్వేశ్వరయ్య    బి) గోపాలకృష్ణ గోఖలే

సి) దాదాభాయ్ నౌరోజీ    డి) ఎం.జి. రనడే

**80.** సింధు నాగరికతకు సంబంధించిన పట్టణాలను, వాటిలో లభించిన పురావస్తు అవశేషాలతో జతపరచండి.

1) రంగాపూర్ — A) స్నానవాటిక

2) సుర్కటోడా — B) రేవు పట్టణం

3) లోథాల్ — C) గుర్రపు అవశేషం

4) మొహెంజొదారో — D) ధాన్యం పొట్టు

ఎ) 1 - B, 2 - A, 3 - C, 4 - D    బి) 1 - D, 2 - C, 3 - B, 4 - A

సి) 1 - C, 2 - B, 3 - D, 4 - A    డి) 1 - A, 2 - D, 3 - C, 4 - B

**81.** కిందివాటిలో బౌద్ధ సంగీతులకు సంబంధించి సరైన వాక్యం ఏది?

1) మొదటి బౌద్ధ సంగీతి రాజగృహంలో జరిగింది.

2) రెండో బౌద్ధ సంగీతి వైశాలిలో జరిగింది.

3) మూడో బౌద్ధ సంగీతి కశ్మీర్‌లో జరిగింది.

4) నాలుగో బౌద్ధ సంగీతి పాటలీపుత్రంలో జరిగింది.

ఎ) 1, 2 మాత్రమే బి) 1, 2, 3 మాత్రమే సి) 1, 2, 4 మాత్రమే డి) 1, 2, 3, 4

**82.** మహ్మద్ బిన్ తుగ్లక్ తన రాజధానిని ఢిల్లీ నుంచి దేవగిరికి మార్చడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటి?

ఎ) దక్కన్‌లో ఇస్లాంను వ్యాప్తి చేయడానికి

బి) దక్కన్‌లో వర్తకాన్ని మెరుగుపరచడానికి

సి) మంగోలుల దాడి నుంచి రక్షణ కోసం

డి) ఢిల్లీ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడానికి

**83.** కింది నినాదాలను, అవి ఇచ్చిన వ్యక్తులతో సరిగా జతపరచండి.

| | |
|---|---|
| 1) వేదాలకు తిరిగి వెళ్లండి | a) భగత్ సింగ్ |
| 2) ఇంక్విలాబ్ జిందాబాద్ | b) సుభాష్ చంద్రబోస్ |
| 3) చలో ఢిల్లీ | c) స్వామి దయానంద సరస్వతి |
| 4) స్వరాజ్యం నా జన్మ హక్కు | d) బాలగంగాధర తిలక్ |

ఎ) 1 - d, 2 - b, 3 - a, 4 - c బి) 1 - c, 2 - b, 3 - a, 4 - d

సి) 1 - c, 2 - a, 3 - b, 4 - d డి) 1 - b, 2 - a, 3 - c, 4 - d

**84.** కింది వాక్యాల్లో సరైంది ఏది?

1) హిందు, ముస్లింలు ఒకే మట్టితో చేసిన వేర్వేరు కుండలను కబీరు పేర్కొన్నాడు.

2) భక్తి ఉద్యమ పితామహుడిగా రామానుజాచార్యులు పేరుపొందారు.

3) మధ్వాచారి ద్వైతమతాన్ని స్థాపించారు.

4) భారతదేశంలో చిస్తీ శాఖను ఖ్వాజా మొయినుద్దీన్ ప్రవేశపెట్టాడు.

ఎ) 1 మాత్రమే బి) 1, 2 మాత్రమే

సి) 1, 2, 3 మాత్రమే డి) 1, 2, 3, 4

**85.** 'తుబ్లక్' అంటే ఏమిటి?

ఎ) ముస్లింలను హిందువులుగా మార్చే విధానం

బి) హిందువులను ముస్లింలుగా మార్చే విధానం

సి) ముస్లింలను క్రైస్తవులుగా మార్చే విధానం

డి) క్రైస్తవులను ముస్లింలుగా మార్చే విధానం

**86.** హైదరాబాద్ సంస్థానం నుంచి భారత జాతీయ కాంగ్రెస్ (INC)లో చేరిన తొలి ముస్లిం ఎవరు?

ఎ) ముల్లా అబ్దుల్ ఖయ్యూమ్ బి) మహ్మద్ అలీఖాన్

సి) షోయబుల్లా ఖాన్ డి) ముల్లా అబ్దుల్ ఖుర్రం

**87.** 'చౌరీ – చౌరా సంఘటన' కింది ఏ ఉద్యమంతో సంబంధాన్ని కలిగి ఉంది?

ఎ) వందేమాతరం ఉద్యమం బి) హోమ్‌రూల్ ఉద్యమం

సి) సహాయనిరాకరణ ఉద్యమం డి) శాసనోల్లంఘన ఉద్యమం

**88.** తెలంగాణ ప్రభుత్వం కింది ఏ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించింది?

ఎ) బోనాలు బి) బతుకమ్మ సి) ఎ, బి రెండూ డి) ఏదీకాదు

**89.** తెలంగాణ పుష్పోత్సవం – బతుకమ్మ పండుగకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) బతుకమ్మ పండుగను 9 రోజులపాటు జరుపుకుంటారు.

బి) బతుకమ్మ రూపకల్పనలో ప్రధానంగా గునుగు, తంగేడు, బంతి లాంటి పూలను ఉపయోగిస్తారు.

సి) మొదటి రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ, చివరి రోజు బతుకమ్మను ముద్దపప్పు బతుకమ్మ అని పిలుస్తారు.

డి) ఈ పండుగ మహాలయ అమావాస్యతో ప్రారంభమై దుర్గాష్టమితో ముగుస్తుంది.

**90.** సమ్మక్క – సారక్క జాతరను ఎన్ని రోజులపాటు నిర్వహిస్తారు?

ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) అయిదు

**91.** మహాశివరాత్రి సందర్భంగా జరిగే 'ఏడుపాయల జాతర' కింది ఏ జిల్లాకు సంబంధించింది?

ఎ) కరీంనగర్ బి) మెదక్ సి) వరంగల్ డి) ఖమ్మం

**92.** ఆదిలాబాద్ జిల్లాలోని రాజగోండులు దీపావళి పండుగ సందర్భంగా ఏ నృత్యాన్ని ప్రదర్శిస్తారు?

ఎ) పేరిణి బి) గరగ సి) ఒగ్గు డి) గుస్సాడి

**93.** తెలంగాణలో 'ఏకశిలా నగరం' అని దేన్ని పిలుస్తారు?

ఎ) ఆదిలాబాద్ బి) మెదక్ సి) వరంగల్ డి) నిజామాబాద్

**94.** తెలంగాణలోని 'నిర్మల్' వేటికి ప్రసిద్ధి?

ఎ) పెయింటింగ్స్ బి) పూసలు సి) ఫిలిగ్రీ డి) అల్లికలు

**95.** తెలంగాణలో కనిపించే 'కాటిపాపలు' ఎవరు?

ఎ) చనిపోయినవారి అంత్యక్రియ కార్యక్రమంలో ఇంద్రజాల ప్రదర్శన చేసేవారు

బి) తప్పెటగుళ్లను వాయించేవారు

సి) మాయాజాల కళాకారులు

డి) గ్రామదేవతలకు పూజలు చేసే పూజారులు

**96.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రలోని ముఖ్య చారిత్రక కట్టడాలు ఏవి?

ఎ) కాకతీయుల తోరణం, బిర్లామందిర్ బి) కాకతీయుల తోరణం, చార్మినార్

సి) కాకతీయుల తోరణం, గోల్కొండ కోట డి) గోల్కొండ కోట, చార్మినార్

**97.** వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, నేతపనివారు, కల్లుగీత కార్మికులు, హెచ్ఐవీ ఎయిడ్స్ రోగులు, బీడీ కార్మికులకు సామాజిక భద్రత పింఛన్లను ఏ పథకం కింద మంజూరు చేశారు?

ఎ) చేయూత బి) భరోసా సి) ఆదరణ డి) ఆసరా

**98.** మిషన్ కాకతీయ (మన ఊరు – మన చెరువు) కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చెరువులను పునరుద్ధరించనుంది?

ఎ) 35,631 బి) 40,561 సి) 45,500 డి) 46,531

**99.** హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రానున్న మూడేళ్లలో ఎన్ని మొక్కలు నాటాలనేది ప్రభుత్వ లక్ష్యం?

ఎ) 120 కోట్లు బి) 100 కోట్లు సి) 130 కోట్లు డి) 230 కోట్లు

**100.** రాష్ట్ర ప్రభుత్వం 'గ్రామ జ్యోతి' కార్యక్రమాన్ని 2015, ఆగస్టు 17న ఏ గ్రామంలో ప్రారంభించింది? (గ్రామీణ ప్రాంతాల సమగ్ర, సమీకృత అభివృద్ధిలో ప్రజలను సంపూర్ణ భాగస్వాములను చేయడం దీని ముఖ్య ఉద్దేశం.)

ఎ) అంకాపూర్ బి) ఎర్రవల్లి సి) గంగదేవిపల్లి డి) నరసన్నపేట

**101.** రాష్ట్రంలో నిరుపేదల జీవనోపాధిని పెంపొందించడానికి ఏర్పాటు చేసిన 'తెలంగాణ పల్లె ప్రగతి' కార్యక్రమం కింద ప్రభుత్వం ఎన్ని మండలాలను ఎంపిక చేసింది?

ఎ) 150 బి) 200 సి) 250 డి) 350

**102.** గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది?

ఎ) శిశు మిత్ర బి) ఆరోగ్య మిత్ర

సి) మాతాశిశు మిత్ర డి) ఆరోగ్య లక్ష్మి

**103.** తెలంగాణలో 'సమగ్ర కుటుంబ సర్వే' కార్యక్రమాన్ని ఏ రోజున చేపట్టారు?

ఎ) 2014, ఆగస్టు 19 బి) 2014, అక్టోబరు 2

సి) 2014, నవంబరు 1 డి) 2014, డిసెంబరు 2

**104.** TS – ipass, T – iDEA, T – PRIDE లు దేనికి సంబంధించినవి?

ఎ) తెలంగాణ పారిశ్రామిక విధానం

బి) తెలంగాణ సౌరవిద్యుత్ విధానం

సి) తెలంగాణ విద్యావిధానం

డి) తెలంగాణ ఐటీ విధానం

**105.** ప్రాధాన్య కుటుంబాలుగా గుర్తింపు పొందడానికి, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించడానికి పరిగణనలోకి తీసుకునే ఆదాయ పరిమితులను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచింది. వాటికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయాన్ని రూ.60,000 నుంచి రూ.1,50,000 కు పెంచారు.

బి) పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయాన్ని రూ.75,000 నుంచి రూ.2 లక్షలకు పెంచారు.

సి) కుటుంబ కమతం పరిమాణాన్ని సడలించి మాగాణి భూమిని 2.5 ఎకరాలను 3.5 ఎకరాలకు, మెట్టభూమిని 5 ఎకరాల నుంచి 7.5 ఎకరాలకు పెంచారు.

డి) పైవన్నీ

**106.** రాష్ట్రంలోని 46,531 చెరువులను మిషన్ కాకతీయ (మన ఊరు – మన చెరువు) కింద ఎన్ని సంవత్సరాల్లో పునరుద్ధరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?

ఎ) నాలుగు బి) అయిదు సి) ఆరు డి) ఏడు

**107.** అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన తెలంగాణ సాంప్రదాయ కళలు, హస్తకళల అభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ఏది?

ఎ) T – HART బి) T – ASSIST సి) T – IDEA డి) T – PRIDE

**108.** రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ కేంద్రం ఏది? (అంకుర (స్టార్టప్) పరిశ్రమల స్థాపనను ప్రోత్సాహించడానికి, ఔత్సాహికులకు అండగా ఉండేందుకు దీన్ని ఏర్పాటు చేశారు.)

ఎ) T – HUT బి) T – HUB సి) T – SCAN డి) TASK

**109.** వెనుకబడిన తరగతుల (BC) వారికి సంక్షేమ పథకాలు, ఉపకార వేతనాలు, వసతి గృహాల్లో ప్రవేశాలకు సంబంధించి కుటుంబ ఆదాయ పరిమితులను రాష్ట్రప్రభుత్వం 2015 అక్టోబరులో పెంచింది. వాటికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) గ్రామీణ ప్రాంతాల్లో రూ.60,000 నుంచి రూ.1,50,000 కు పెంచారు.

బి) పట్టణ ప్రాంతాల్లో రూ.75,000 నుంచి రూ.2,00,000 కు పెంచారు.

సి) ఎ, బి రెండూ సరైనవి

డి) ఏదీకాదు

**110.** తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక విధాన చట్టం – 2014 ప్రకారం 'సూక్ష్మ పరిశ్రమలు' ఏవి?

ఎ) రూ.25 లక్షల లోపు పెట్టుబడి ఉన్నవి

బి) రూ.25 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు పెట్టుబడి ఉన్నవి

సి) రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు పెట్టుబడి ఉన్నవి

డి) రూ.10 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు పెట్టుబడి ఉన్నవి

**111.** తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకం ద్వారా ఎంతమంది రైతుల పంట రుణాలను మాఫీ చేయనుంది?

ఎ) 30,33,000 బి) 32,33,000

సి) 34,33,000 డి) 36,33,000

**112.** కింది చట్టాల్లో భిన్నమైంది ఏది?

ఎ) వరకట్నం నిషేధ చట్టం – 1961

బి) ఎస్సీ/ ఎస్టీ అకృత్యాల నిరోధక చట్టం – 1989

సి) మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ (ప్రసూతి ప్రయోజన చట్టం) – 1961

డి) గృహహింస నిరోధక చట్టం – 2005

**113.** కిందివాటిలో జస్టిస్ వర్మ కమిషన్‌కు ఏ చట్టంతో సంబంధం ఉంది?

ఎ) ప్రసూతి ప్రయోజన చట్టం

బి) సమాన వేతన చట్టం

సి) జాతీయ మహిళా కమిషన్ చట్టం

డి) నిర్భయ చట్టం

**114.** 'అస్పృశ్యత నివారణ చట్టం – 1955'ను ఏ సంవత్సరంలో పౌరహక్కుల రక్షణ చట్టంగా సవరించారు?

ఎ) 1966 బి) 1976 సి) 1986 డి) 1996

**115.** 'సబల' పథకాన్ని ఏ వయసు బాలికల కోసం రూపొందించారు?

ఎ) 6 – 14 సంవత్సరాలు బి) 8 – 16 సంవత్సరాలు

సి) 11 – 18 సంవత్సరాలు డి) 11 – 21 సంవత్సరాలు

**116.** ఏ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఎస్సీ/ ఎస్టీ జాతీయ కమిషన్లను వేర్వేరుగా ఏర్పాటు చేశారు?

ఎ) 89వ బి) 91వ సి) 93వ డి) 96వ

**117.** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (NREGA) ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

ఎ) 2004 బి) 2005 సి) 2006 డి) 2009

**118.** కిందివాటిలో భిన్నమైన భారత ప్రభుత్వ కార్యక్రమం/ పథకం ఏది?

ఎ) ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన – 2015

బి) అటల్ పెన్షన్ యోజన – 2015

సి) ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన – 2015

డి) ప్రధానమంత్రి ముద్రా యోజన – 2015

**119.** బాలికా సంక్షేమానికి ఉద్దేశించిన 'సుకన్య సమృద్ధి యోజన' కార్యక్రమానికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) 10 ఏళ్లలోపు బాలికల పేరుమీద పొదుపు ఖాతా పొందొచ్చు.

బి) సంవత్సరానికి రూ.1,000 నుంచి గరిష్ఠంగా రూ.1,50,000 వరకు డిపాజిట్ చేయవచ్చు.

సి) డిపాజిట్ కాలపరిమితి ఖాతా ప్రారంభించినప్పటి నుంచి 21 సంవత్సరాలు.

డి) పైవన్నీ

**120.** 'ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమం' ఉద్దేశం ఏమిటి?

ఎ) పేదరిక నిర్మూలన బి) నిరుద్యోగ నిర్మూలన

సి) మైనారిటీల సంక్షేమం డి) వృద్ధుల సంక్షేమం

**121.** జాతీయ సామాజిక సహాయ కార్యక్రమాన్ని (NSAP) ఎప్పుడు ప్రారంభించారు?

ఎ) 1975 బి) 1985 సి) 1995 డి) 2005

**(122 – 126): సూచనలు: 122** నుంచి **126** వరకు ఉన్న ప్రశ్నలు కింద ఇచ్చిన వృత్తాకార పటంపై ఆధారపడి ఉంటాయి. కింది వృత్తాకార పటం 2012లో కొన్ని రకాల నూనె గింజల ఉత్పత్తిని తెలియజేస్తుంది.

**మొత్తం ఉత్పత్తి = 540 టన్నులు**




**122.** సోయాచిక్కుడు గింజల ఉత్పత్తి వేరుశనగ గింజల ఉత్పత్తి కంటే ఎంత తక్కువ?

ఎ) 75 టన్నులు బి) 85 టన్నులు సి) 92.50 టన్నులు డి) 112.5 టన్నులు

**123.** ఆముదం గింజల ఉత్పత్తి ఎంత? (టన్నుల్లో)

ఎ) 36 బి) 45 సి) 54 డి) 63

**124.** ఎన్ని రకాల నూనె గింజల ఉత్పత్తి 108 టన్నుల కంటే ఎక్కువగా ఉంది?

ఎ) 2 బి) 4 సి) 3 డి) 5

**125.** మొత్తం నూనెగింజల ఉత్పత్తిలో పొద్దుతిరుగుడు గింజల ఉత్పత్తి సుమారుగా ఎంత శాతం?

ఎ) 19% బి) 21% సి) 22% డి) 23%

**126.** ఆవగింజలు, పొద్దుతిరుగుడు గింజలను పండించిన హెక్టార్ల సంఖ్య నిష్పత్తి 7 : 8 అయితే, ప్రతి హెక్టారుకు పండించిన ఆవగింజలు, పొద్దుతిరుగుడు గింజల నిష్పత్తి ఎంత?

ఎ) 25 : 14 బి) 36 : 35 సి) 48 : 35 డి) 18 : 17

**127.** కింద నిర్వచించిన సంబంధాలను ఉపయోగించి ఇచ్చిన ప్రశ్నకు సమాధానాన్ని గుర్తించండి.

A + B అంటే A, B కి తల్లి

A – B అంటే A, B కి సోదరి

A × B అంటే A, B కి తండ్రి

A ÷ B అంటే A, B కి కుమారుడు

A = B అంటే A, B కి సోదరుడు

A # B అంటే A, B కి కుమార్తె

కిందివాటిలో దేనిలో T కుమార్తెకు S కుమారుడు అవుతాడు?

ఎ) T × M + S + N బి) T × M + S = N

సి) T + M × S – M డి) S ÷ M ÷ T – N

**128.** ఒక గడియారంలోని ముళ్లను 12 గంటల సమయంలో ఈశాన్య దిశలో ఉండే విధంగా అమరిస్తే, 6 గంటల (pm) సమయంలో అదే గడియారంలోని గంటల ముల్లు ఏ దిశలో ఉంటుంది?

ఎ) నైరుతి బి) ఆగ్నేయం సి) తూర్పు డి) దక్షిణం

**129.** ఉత్తర ముఖంగా ఉన్న కరుణ సవ్యదిశలో 90°, అపసవ్య దిశలో 135° తిరిగాడు. ఇప్పుడు కరుణ ఏ దిశలో ఉన్నాడు?

ఎ) ఈశాన్యం బి) వాయవ్యం సి) ఆగ్నేయం డి) నైరుతి

**130.** ఒక తరగతిలో 60 మంది విద్యార్థులు ఉన్నారు. వారు ఒక సేవా కార్యక్రమానికి రూ. 5,700 సహాయం చేశారు. ఒక్కొక్క బాలుడు రూ. 110, బాలిక రూ. 85 చొప్పున సహాయం చేస్తే, ఆ తరగతిలోని బాలుర సంఖ్య ఎంత?

ఎ) 24 బి) 32 సి) 30 డి) 27

**131.** P, Q, R, S, T, U, V, W అనే ఎనిమిది మంది వ్యక్తులు కింది షరతులను అనుసరించి ఒక అష్టభుజి బల్ల చుట్టూ కూర్చున్నారు.

i) P, U కి కుడివైపు కూర్చున్నాడు.

ii) T, S అనేవారు P కి పక్కన కూర్చున్నారు.

iii) Q, W కి కుడివైపు కూర్చున్నాడు.

iv) V, P కి ఎదురుగా, Q, S కి ఎదురుగా కూర్చున్నారు.

అయితే కిందివాటిలో సత్యమేది?

ఎ) W పక్కన P, U, కూర్చున్నారు.

బి) U, R కి పక్కన కూర్చున్నాడు.

సి) S, V మధ్యలో R కూర్చున్నాడు.

డి) T కి ఎదురుగా U లేదా R కూర్చున్నాడు.

**132.** $\frac{24}{32}, \frac{3}{52}, \frac{9}{50}$ ల గ.సా.భా., క.సా.గు. వరసగా..

ఎ) $\frac{3}{1300}$, 9 బి) $\frac{9}{2}, \frac{3}{1300}$ సి) 18, $\frac{6}{625}$ డి) 36, $\frac{6}{625}$

**133.** అరవింద్, క్రాంతి, సునీల్, రాజేష్, కపిల్, లాలా, థామస్ అనే ఏడుగురు వ్యక్తులు ఉన్నారు. వీరిలో ఒక్కొక్కరు న్యాయవాది, వైద్యుడు, ఇంజినీర్, ప్రొఫెసర్, శాస్త్రవేత్త, విలేకరి, ఆర్కిటెక్ట్‌గా స్థిరపడ్డారు. వీరి గురించి....

i) అరవింద్ లేదా సునీల్‌లలో ఒకరు వైద్యుడు.

ii) సునీల్, లాలా ఇంజినీర్లు కాదు.

iii) క్రాంతి న్యాయవాది లేదా ప్రొఫెసర్.

iv) రాజేష్ శాస్త్రవేత్త.

v) కపిల్ ఆర్కిటెక్ట్ లేదా న్యాయవాది.

vi) థామస్ వైద్యుడు లేదా ఆర్కిటెక్ట్.

అయితే కిందివాటిలో లాలా ఏ వృత్తిని నిర్వహిస్తున్నాడు?

ఎ) వైద్యుడు బి) న్యాయవాది సి) విలేకరి డి) ప్రొఫెసర్

**134.** కిందివాటిలో 3996వ సంవత్సరం తర్వాత వెంటనే వచ్చే లీప్ సంవత్సరం ఏది?

ఎ) 4004 బి) 4000 సి) 4008 డి) 4012

**135.** కిందివాటిలో భిన్నమైంది ఏది?

ఎ) 72327 బి) 64246 సి) 53435 డి) 94224

**136.** కింది సిరీస్‌ను పూరించండి.

0, 4, 18, 48, 100, 180, ?

ఎ) 343 బి) 196 సి) 294 డి) 256

**137.** The player is suspended from ...... team.

ఎ) the బి) a

సి) an డి) No article required.

**138.** Bill Gates is ..... Kubera of modern times.

ఎ) a బి) the

సి) an డి) No article required

**139.** I differ ...... you on this point.

ఎ) with బి) from సి) by డి) on

**140.** I told him that he ...... for me.

ఎ) have not cared బి) did not care

సి) do not care డి) is not caring

**141.** Dissipate (Pickup the correct Synonym)

ఎ) Waste బి) Disperse సి) Divide డి) Distribute

**142.** Blunt (Pickup the correct Antonym)

ఎ) Dull　　బి) Frank　　సి) Sharp　　డి) Rude

**143.** This book differs ..... that.

ఎ) from　　బి) on　　సి) with　　డి) by

**144.** He said to you "He is a fool" (Convert into Indirect Speech)

ఎ) He told you that you were a fool.

బి) He told you that I was a fool.

సి) He told you that he is a fool.

డి) He told you that he was a fool.

**145.** Out of the given group of words choose the mis-spelt one.

ఎ) Disterbance　　బి) Promising　　సి) Cardinal　　డి) Ancestry

**146.** The climate of India is not so hot as that of Africa. (Convert into Comparative Degree)

ఎ) The climate of India is so hotter as that Africa.

బి) The climate of Africa is not hotter than that of India.

సి) The climate of India is hotter than that of India.

డి) The climate of Africa is hotter than that of India.

**147.** Every one respects ..... honest man.

ఎ) a　　బి) an　　సి) the　　డి) No article

**148.** She ...... a very good girl.

ఎ) am　　బి) is　　సి) are　　డి) was

**149.** You will be rewarded for your work. (Change into complex sentence)

ఎ) As you work, you will be rewarded.

బి) Because of your work, you will be rewarded.

సి) In case of your work, you will be rewarded.

డి) You will not be rewarded if you do not work.

**150.** Though we tried several times, we couldn't scale over this high wall. (Convert into simple sentence)

ఎ) Owing to several trails, we couldn't over this high wall.

బి) Inspite of several trails, we couldn't scale over this high wall.

సి) Having several trails, we couldn't scale over this high wall.

డి) We tried several times but we could not scale over this high wall.

www.eenadupratibha.net
www.eenadupratibha.net

www.eenadupratibha.net

## జవాబులు

1–సి; 2–ఎ; 3–డి; 4–బి; 5–ఎ; 6–బి; 7–డి; 8–సి; 9–బి; 10–సి; 11–ఎ; 12–ఎ; 13–సి; 14–ఎ; 15–బి; 16–డి; 17–సి; 18–డి; 19–డి; 20–సి; 21–డి; 22–సి; 23–ఎ; 24–ఎ; 25–సి; 26–బి; 27–సి; 28–ఎ; 29–బి; 30–డి; 31–సి; 32–బి; 33–బి; 34–ఎ; 35–ఎ; 36–ఎ; 37–సి; 38–డి; 39–సి; 40–ఎ; 41–ఎ; 42–సి; 43–ఎ; 44–ఎ; 45–డి; 46–ఎ; 47–ఎ; 48–ఎ; 49–సి; 50–డి; 51–డి; 52–బి; 53–బి; 54–బి; 55–బి; 56–సి; 57–డి; 58–బి; 59–సి; 60–డి; 61–డి; 62–బి; 63–డి; 64–ఎ; 65–బి; 66–సి; 67–బి; 68–డి; 69–డి; 70–బి; 71–ఎ; 72–ఎ; 73–బి; 74–డి; 75–ఎ; 76–ఎ; 77–డి; 78–డి; 79–సి; 80–బి; 81–ఎ; 82–సి; 83–సి; 84–డి; 85–బి; 86–ఎ; 87–సి; 88–సి; 89–సి; 90–సి; 91–బి; 92–డి; 93–సి; 94–ఎ; 95–ఎ; 96–బి; 97–డి; 98–డి; 99–డి; 100–సి; 101–ఎ; 102–డి; 103–ఎ; 104–ఎ; 105–డి; 106–బి; 107–ఎ; 108–బి; 109–సి; 110–ఎ; 111–డి; 112–బి; 113–డి; 114–బి; 115–సి; 116–ఎ; 117–బి; 118–డి; 119–డి; 120–సి; 121–సి; 122–డి; 123–బి; 124–సి; 125–బి; 126–సి; 127–బి; 128–ఎ; 129–బి; 130–ఎ; 131–సి; 132–బి; 133–సి; 134–బి; 135–డి; 136–సి; 137–ఎ; 138–బి; 139–ఎ; 140–బి; 141–ఎ; 142–సి; 143–ఎ; 144–డి; 145–ఎ; 146–డి; 147–బి; 148–బి; 149–ఎ; 150–బి.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని హైదరాబాద్‌లోని ఫైన్ ఇండియా అకాడమీకి చెందిన నిపుణులు రూపొందించారు)**

www.eenadupratibha.net
www.eenadupratibha.net

www.eenadupratibha.net